క్లుప్తంగా

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

సూర్యాపేటటౌన్ : ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణను ఆకస్మికంగా తనికీ చేసి మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా సహకరించాలన్నారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాలపై అవగాహన


మాట్లాడుతున్న సీఐ శ్రీనునాయక్

తుంగతుర్తి : వ్యాపారస్తులంతా తమ షాపుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ శ్రీనునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను, దొంగతనాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ క్రాంతికుమార్, వ్యాపారస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు తహసీల్దార్‌గా హరిశ్చంద్ర ప్రసాద్

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల తహసీల్దార్‌గా హరిశ్చంద్ర ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఏడాదికాలంగా తహసీల్దార్‌గా పనిచేస్తున్న వినోద్‌కుమార్‌ను కలెక్టరేట్‌కు డిప్యూటేషన్‌పై పంపిస్తూ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న హరిచంద్ర ప్రసాద్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి


ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనకల్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 28 నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతు పండుగను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లతో కలిసి రైతు పండుగ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించే రైతు పండుగకు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, డైరెక్టర్లు బత్తుల నాగమల్లు, పాక అమృతమల్లు, కొమ్ము వెంకన్న, నర్సయ్య, జటంగి లింగయ్య, ఎండీ నసీమున్నిసా బేగం, భూక్య మధు, బానోతు శ్రీను, కారింగుల యాకసాయిలు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులను రికవరీ చేయాలి

మద్దిరాల : గోరెంట్ల గ్రామానికి చెందిన సంఘబంధం మహిళల స్త్రీనిధి, బ్యాంకు రుణాలను వాడుకున్న వీబీకే నుంచి డబ్బులను రికవరీ చేయాలని సంఘం మహిళలు డిమాండ్ చేశారు. గతంలో జిల్లా అధికారుల సమక్షంలో వీబీకేను నిలదీయగా 3నెలల్లో కడుతానని చెప్పాడని, కానీ నేటికీ కట్టలేదని తెలిపారు. దీంతో బ్యాంకు అధికారులు తమకు నోటీసులు పంపించారని మహిళలు వాపోయారు. గురువారం మండల కేంద్రంలోని మండల సామాఖ్య కార్యాలయానికి తాళం వేసి కోర్టు నోటీసులతో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జిల్లా అధికారులు, మండల అధికారులు తమ డబ్బులను రికవరీ చేయించి, వీబీకేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రూపుల సంఘ బంధం సభ్యులు పాల్గొన్నారు.

స్కూల్ మ్యాగజైన్ ఆవిష్కరణ


ఆదర్శ పాఠశాలలో మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో క్రాంతికుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన పాఠశాల మ్యాగజైన్‌ను జిల్లా సెక్టోరియల్ అధికారి డి.జనార్దన్, మండల విద్యాధికారి నకిరేకంటి రవి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలను ఒక మ్యాగజైన్ రూపంలో పొందుపర్చడం మంచి ఆలోచన అని తెలిపారు. ఇలాంటి మ్యాగజైన్‌ల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న కొత్త ఆలోచనలు అక్షర రూపం దాల్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, మండల నోడల్ ఆఫీసర్ వస్రాంనాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అన్నామేరి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలేకు నివాళి


తుంగతుర్తిలో జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భానుపురి : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

భానుపురి : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం సూర్యాపేటలోని ఎంజీరోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి నారాయణ గౌడ్, సంపత్ నాయుడు, దూలం నగేష్, యలగందుల సుదర్శన్, కీర్తి వెంకటేశ్వర్లు, యుగేందర్, విజయ్‌కృష్ణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, మంతాపురం వెంకటేశ్వర్లు, కోడి లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సూర్యాపేటలోని ఆయన విగ్రహానికి గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, రాజు, వేణు, సందీప్, వినయ్, నవీన్, మహేష్, ప్రదీప్, శ్రీను, పవన్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, భిక్షమయ్య గౌడ్, వసంత సత్యనారాయణ పిళ్లే


నాగారం : ఫణిగిరిలో..

యాదవ్, జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, బాణాల విజయ్ కుమార్, టీకులపల్లి శ్రీనివాస్‌రావు, తోగటి మురళి, మొదుగు వెంకట్ రెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు, మాంద్ర మల్లయ్య, కాకి రాంరెడ్డి, సోమేశ్వర్, ఏడిండ్ల అశోక్, బాగాల నర్సింహ, పెండెం వాణి, సరిత, శశిరేఖ, కట్ట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మహాత్మా జ్యోతిరావు పూలే 138వ వర్ధంతిని గురువారం పూలే అధ్యయన వేదిక, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, దుస్సా రామ్మూర్తి, వంగరి బ్రహ్మం, కందుకూరి శ్రీను, కిరణ్, శంకర్, లక్ష్మయ్య, యాదగిరి, రాములు, హనుమాన్, లింగయ్య, వెంకన్న, కృష్ణ పాల్గొన్నారు.

సామాజిక దార్శనికుడు జ్యోతిబాపూలే

తుంగతుర్తి : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అఖిలపక్ష నాయకులు అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాటికొండ సీతయ్య, పెద్దబోయిన అజయ్, మల్లేపాక సాయిబాబు, గుండగాని రాములు, గోపగాని రమేష్, వెంకన్న, శ్రీనివాస్, కొండ నాగరాజు, నజీరోద్దీన్, వెంకటనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్, మధు, లింగయ్య, సామేల్, కృష్ణమూర్తి, గోవర్ధన్, సోమన్న పాల్గొన్నారు.

నాగారం : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని ఫణిగిరి ఎక్స్ రోడ్డు వద్ద పూలే, అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కరాజు తిరుపతి, అందే సంజీవ, ఎర్ర యాదగిరి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎర్ర నరేష్, ఎర్ర రాంబాబు, పులిగిల్ల వీరమల్లు యాదవ్, మాగి కృష్ణ, ఎర్ర వీరమల్లు, వెంకన్న, అశోక్‌రెడ్డి, కర్నాకర్, లాజర్, మణికుమార్, నాతి వెంకన్న, మధు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


చివ్వెంల : జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు


తిరుమలగిరిలో..


అర్వపల్లిలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

సీపీఎం మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29 నుంచి 3 రోజుల పాటు జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాజిరెడ్డిగూడెంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము విజయ్‌కుమార్, మండల కమిటీ సభ్యుడు శిగ వెంకన్న, చింతల రాములు, చెన్నబోయిన వీరయ్య, శిగ రవి, పగిడిమర్రి శేఖర్, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగే సీపీఎం బహిరంగ సభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కోరారు. గురువారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో మల్లు స్వరాజ్యం కోలాట బృందానికి చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న మూడేళ్లలో ప్రజా సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు చేసేందుకు మహాసభలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రణపంగ బుచ్చిరాములు, మల్లు స్వరాజ్యం కోలాట బృందం సభ్యులు ఎడవెల్లి రావేలా, నాగేంద్ర, ఎల్లమ్మ, మంగమ్మ, సుజాత, వినీల, రజిత, కళ్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలి

మద్దిరాల : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్‌ఎస్‌కు పూర్వ వైభవం తేవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 2014 నవంబర్ 29న ఆమరణ నిహారదీక్షను ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసే దీక్షా దివస్ కార్యక్రమానికి మండల నాయకులు బైక్ ర్యాలీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, జిలకర్ర చంద్రమౌళి, దామెర్ల వెంకన్న, వల్లపు యాకయ్య, రేసు వెంకన్న, బీఎస్ ముదిరాజ్, మల్యాల నర్సయ్య, రాములు, ఫరీద్, బద్దం సంజీవరెడ్డి, పెద్ద గండయ్య, వీరమల్లు, రాంమూర్తి, నాగరాజు, గిరి, యాకయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అధికారుల తనిఖీ


అన్నారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి


అర్వపల్లి : ఎస్సీ గురుకుల పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ బాలునాయక్

పెన్‌పహాడ్ : మండలంలోని అన్నారం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ నకిరేకంటి రవి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బాలెంలలో కొనసాగుతున్న జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఎంఈఓ బి.బాలునాయక్ తనిఖీ చేశారు. పాఠశాలలో పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే పాఠశాలలో గదులు, పరిసరాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.అరుణ, ఉపాధ్యాయునిలు రామలక్ష్మి, స్రవంతి, సుకన్య, సీఓ నజీర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తుంగతుర్తి : దీక్షా దివస్‌ను పురస్కరించుకొని బండరామారం గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య గురువారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు దీక్షా దివస్ అని అన్నారు. దీక్షా దివస్ గురించి యువతరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ పల్స వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ పులుసు ఇందిరాఉప్పలయ్య, ఉపాధ్యాయులు హకీమ్, కోటయ్య, గీత, గ్రామస్తులు వెంకన్న, లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేటటౌన్ : ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల సందర్భంగా విద్యార్థులకు రెన్యూవబుల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్ 2కు చెందిన విద్యార్థిని శ్రీజ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని హెచ్‌ఎం ఎం.ఉదయశ్రీ, ఉపాధ్యాయులు అంకతి వెంకన్న, మురళీకృష్ణ, నరేందర్, కర్నాకర్, శ్రీనివాస్, రమేష్ అభినందించారు.

జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి


అర్వపల్లి : సూర్యాపేటలో గురువారం నిర్వహించిన చెకుముకి పోటీల్లో పర్సాయపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు ఎం.గణేష్, ఎం.భరత్, ఎస్ అఖిల్‌లు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షీల్డ్, సర్టిఫికెట్లను అందజేశారు.

నూతనకల్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో గురువారం నిర్వహించిన చెకుముకి పోటీల్లో నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ బహుమతులు సాధించినట్లు ఎంఈఓ రాములునాయక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధరావత్ శివయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, చవగాని వెంకయ్య, సువర్ణలక్ష్మి, ఉమారాణి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో కేజీబీవీ టీచర్ల నిరసన

అర్వపల్లి : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న టీచర్లకు కనీస వేతనం అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు నోముల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం అర్వపల్లిలోని కేజీబీవీలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ నాగరాణి, ఉపాధ్యాయునిలు విజయశ్రీ, అరుణ, లలిత, భవాని, అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : కస్తూరిబా పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం పనికి తగిన వేతనం చెల్లించాలని తెలంగాణ ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు కోరారు. గురువారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల ప్రధాన కార్యదర్శి డి.రమేష్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ తేజశ్రీ, భిక్షం, ఆర్.రమేష్, ఉపాధ్యాయునీలు శైలజా, తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాలలోని కస్తూరిబా పాఠశాలలో నిరసన తెలుపుతున్న టీచర్లు

నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి


తిరుమలగిరి : భోక్యానాయక్ తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్


మద్దిరాల : రెడ్డిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్


అర్వపల్లి : ధాన్యంలో తేమ శాతం పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తిరుమలగిరి తహసీల్దార్ బి.హరిప్రసాద్ కోరారు. గురువారం భోక్యానాయక్ తండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సుజిత్‌రెడ్డి, ఏఈఓ లక్ష్మీచైతన్య, సీసీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అమీన్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : 17శాతం వరకు తేమ ఉండేలా చూసుకొని రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు తేవాలని ఏఓ పి.గణేష్, ఏఈఓ ఎస్. సత్యం కోరారు. మండల పరిధిలోని కొమ్మాల ఐకేపీ కేంద్రంలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మేడబోయిన రామస్వామి, సెంటర్ ఇన్‌చార్జ్ అడెపు శ్రీకాంత్, రైతులు సుధాకర్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీని పూర్తి చేయాలి

అర్వపల్లి : కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో తప్పులు జరగకుండా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి కోరారు. గురువారం డేటా ఎంట్రీని పరిశీలించారు. అలాగే కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ గోపి, ఏపీఓ ఉపేందర్ పాల్గొన్నారు.


డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

చేయూత పెన్షన్‌దారుల ధర్నా

భానుపురి : పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్‌దారులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడారు. అధికారంలోకి వస్తే చేయూత పెన్షన్లను వికలాంగులకు రూ.4016 నుంచి రూ.6000లకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 9 నెలల కావొస్తున్నా పెన్షన్లను పెంచడం లేదన్నారు. కనీసం నెలనెలా పెన్షన్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు లింగయ్య, గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న ముదిరాజ్, ఉపాధ్యక్షుడు ఎరుకల రవిగౌడ్, బీఆర్‌వీస్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కంచుకొమ్ముల రాజశేఖర్, షమీం సుల్తానా, రమణ, లింగయ్య, వెంకటయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న పెన్షన్‌దారులు, నాయకులు

లయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి


భూమి పూజ చేస్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, కమిటీ సభ్యులు

సూర్యాపేట టౌన్ : లయన్స్ క్లబ్ సేవలు విస్తరించాలని మాజీ ఎంపీ, లయన్ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి తాను ఎంపీగా ఉన్నప్పుడు రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నిర్మాణానికి దాతలు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్, లయన్స్ కంటి ఆస్పత్రి అధ్యక్షుడు దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షుడు కొండపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి వెంపటి శబరీనాథ్, కోశాధికారి మీలా వంశీ, లయన్స్ క్లబ్ సభ్యులు దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, తోట శ్యాంప్రసాద్, పోలబోయిన నర్సయ్య యాదవ్, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, బొమ్మగాని శ్రీనివాస్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కోదాడ : కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక కోరారు. గురువారం కోదాడ ప్రభుత్వ వైద్యశాలను ఆమె సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్యశాలలో 16 మంది వైద్యులుండాల్సి ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే ఉన్నారన్నారు. వైద్యశాలలో మందుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. 100 పడకల వైద్యశాలగా మారుస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్నా కనీస పనులు మొదలు కాలేదని అన్నారు. అనంతరం సమస్యలపై వైద్యశాల సూపరింటెండెంట్‌కు వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో చంద్రకళ, సంతోషి, సూరం రేణుక, జయమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ పరిశీలన


మార్కెట్‌ను పరిశీలిస్తున్న నాయకులు

తిరుమలగిరి : మార్కెట్లలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ కోరారు. గురువారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, గంట నాగయ్య, లింగయ్య, సామేల్, సైదులు, కిరణ్, మధు, దేవయ్య, పరశురామ్ పాల్గొన్నారు.

ఐఏఎల్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

తుంగతుర్తి : సూర్యాపేటలో ఈ నెల 30, డిసెంబర్ 1న జరిగే ఐఏఎల్ రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఐఏఎల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఎదుట మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర రెండో మహాసభలకు హైకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు హాజరవుతారని తెలిపారు. న్యాయవాదుల సమస్యలపై ఈ మహాసభలో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారాం, న్యాయవాదులు బి.సతీష్, బానోత్ ప్రతాప్, పులిచెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే మూల్యం తప్పదు


నాగారంలో వినతిపత్రం అందజేస్తున్న ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు


తుంగతుర్తిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రగతిశీల నాయకులు

నాగారం : వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు వేర్పుల లక్ష్మయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీఎస్‌ఓ రమేష్‌కు వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12,000ల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గొడ్డలి నర్సయ్య, రాజ్‌కుమార్, సుధాకర్, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికి రూ.12,000 ఇవ్వాలని వినతి

తుంగతుర్తి : వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దయానందంకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో 55శాతం మంది వ్యవసాయ కార్మికులుగా జీవిస్తున్నారని, వారికి రక్షణ లేదని తెలిపారు. చాలీచాలని కూలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు. మూడు ఎకరాల్లోపు భూమి కలిగిన వారిని కూడా వ్యవసాయ కార్మికులుగా గుర్తించి వారందరికీ సంవత్సరానికి రూ.12,000 పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడ్డలి నర్సయ్య, లక్ష్మన్న, మామిడి సుధాకర్, రాయిల రాజ్‌కుమార్, శీలం లింగయ్య, రాయపురం రామ్మూర్తి, ఆకారపు యాకూబ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : అంజలిపురం గ్రామానికి చెందిన కుందూరు పాపిరెడ్డికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గంగసాని ఎల్లారెడ్డి, మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి కిషోర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.